




# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

బుధవారం 15 అక్టోబర్ 2025 పేజీలు : 5


### ట్యాంకు నిండగానే

## రహదారిపైకి నీరు

మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని రామాలయం వద్ద ఉన్న మంచినీటి ట్యాంకు నుండి నీరు రోడ్డుపైకి చేరి వృథా అవుతోంది. ట్యాంకు నిండగానే నీరు బయటకు నీరు బయట పారడంతో ఆ ప్రాంతం బురదమయంగా మారి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోంది. గ్రామస్తులు పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వృథా అవుతున్న నీటిని కోనేరులోకి లేదా డ్రైనేజీలోకి మళ్లించేలా శాశ్వత చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## వరి పంట చివరి దశలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి



పంటల చివరి దశలో రైతుల జాగ్రత్త ఎంతో అవసరమని నర్సాపూర్ డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి సంధ్యారాణి పేర్కొన్నారు. మంగళవారం ఆమె శివ్వంపేట ఏవో లావణ్య తో కలిసి మండల కేంద్రమైన శివ్వంపేట లోని చివరి దశలో ఉన్న వివిధ రైతుల వరి పంట పొలాలను సందర్శించారు.దీనిలో భాగంగా వ్యవసాయ శాఖ అధికారులు వరి పంటలో దోమపోటు, సుడిదోమ, కంకి నల్లి అలాగే మెడ విరుపు తెగులు లను గమనించి పరిశీలించారు. అయితే రైతులు సుడిదోమను గమనించిన వెంటనే పొలంలో నీటిని తగ్గించాలని, తీవ్రత ఎక్కువగా ఉన్నట్లయితే ట్రైఫ్లూమెజోపైరం లేదా ఇమిడాక్లోప్రిడ్ 40 శాతం ఇతిప్రోల్ 40 శాతం డబ్ల్యూ జి 0.25 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు.

# ఎవరి చేతికో పగ్గాలు!



### డీసీసీ అధ్యక్ష రేసులో ముగ్గురు ఇద్దరి మధ్యే తీవ్ర పోటీ

### నామినేషన్ వేసిన ఆంజనేయులుగౌడ్, రాజిరెడ్డి, రాంచందర్‌గౌడ్

### అందరి అభిప్రాయాలతో నివేదిక

మెదక్

స్థానిక సంస్థల ఎన్నికల వేళ.. కాంగ్రెస్ పార్టీని గ్రామీణస్థాయి నుంచి బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రజామోద యోగ్యమైన నాయకుడికి డీసీసీ పదవి కట్టబెట్టాలని, ఏకంగా ఏఐసీసీ నాయకులే రంగంలోకి దిగారు. సామాన్య కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధుల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. కేవలం నామినేషన్లనే కాకుండా, పార్టీకోసం కష్టపడిన, సేవాభావం గల నాయకుల వివరాలు సైతం సేకరిస్తున్నట్లు తెలిసింది. సమావేశానికి రాలేకపోయిన వారు ఫోన్ల ద్వారా తమ - మిగతా3లో

# ఎవరి చేతికో పగ్గాలు!

-మొదటిపేజీ తరువాయి

అభిప్రాయాన్ని తెలపవచ్చని సూచించినట్లు సమాచారం. నాయకత్వ ఒత్తిడి, పరపతికి ప్రాధాన్యం ఇవ్వడం లేదని కార్యకర్తలు అంటున్నారు. అయితే ప్రస్తుతం ప్రధానంగా డీసీసీ అధ్యక్ష రేసులో ఉన్న ఇద్దరు నాయకులు, ఒకే నియోజకవర్గానికి చెందిన వారు కావడంతో పోటీ తీవ్రంగానే ఉన్నట్లు కనపడుతుంది. రెండు జిల్లాలకు చెందిన ఇద్దరు ప్రజాప్రతినిధులు, చెరో అభ్యర్థి వైపు మొగ్గు చూపుతున్నట్లు పార్టీవర్గాలు గుసగుసలాడుతున్నాయి. చివరికి ఎవరు జిల్లా కాంగ్రెస్ బాద్‌షా అవుతారో వేచి చూడాల్సిందే. డీసీసీ అధ్యక్షుడిని నియమించి పార్టీని బలోపేతం చేసేందుకు అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా ఎంపిక కోసం కసరత్తు ప్రారంభించింది. ఈ మేరకు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల అభిప్రాయాలను సేకరించినట్లు తెలిసింది. డీసీసీ పదవికి ముగ్గురు నామినేషన్లు వేసినా, ప్రధాన పోటీ ఇద్దరి మధ్యే ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి.
డీసీసీ అధ్యక్షుడి ఎంపిక కోసం ఏఐసీసీ నుంచి జ్యోతి రౌతేలా, పీసీసీ నుంచి ఎన్నికల పరిశీలకులు జగదీశ్వర్‌రావు, నాసిర్ అహ్మద్, వరలక్ష్మిని నియమించారు. ఆదివారం మెదక్, రామాయంపేట బ్లాక్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అధ్వర్యంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల అభిప్రాయాలను సేకరించినట్లు తెలిసింది. మెదక్ నియోజకవర్గంలోని రెండు బ్లాకుల ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఒక అభ్యర్థి పేరును ప్రతిపాదించగా, టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడ్ ప్రాంతానికి చెందిన కొంతమంది ముఖ్య నాయకులు, సంగారెడ్డి జిల్లాకు చెందిన అమాత్యుల నిర్ణయమే తమ అభిప్రాయంగా భావించాలని స్పష్టం చేసినట్లు సమాచారం. అయితే మెదక్ ప్రాంతానికి చెందిన నాయకులు కలిసికట్టుగా పరిశీలకుల ముందుకు వెళ్లి, తమ అభిప్రాయాన్ని ఏకకంఠంతో తెలిపినట్లు తెలుస్తోంది. మూడో అభ్యర్థి మాత్రం తాను నామమాత్రంగా పోటీలో ఉన్నట్లు స్పష్టం చేశారు. ఒకవేళ ఏఐసీసీ పరిశీలకులు అవకాశం ఇస్తే స్వీకరిస్తానని తెలిపారు. సోమవారం నర్సాపూర్, కౌడిపల్లిలో జరిగిన సమావేశానికి నర్సాపూర్, శివ్వంపేట, కౌడిపల్లి, వెల్దుర్తి, కొల్చారం, మాసాయిపేట మండలాలకు చెందిన కార్యకర్తలు హాజరయ్యారు. ఇక్కడ ఇద్దరు అభ్యర్థులకు మద్దతు లభించినట్లు తెలుస్తోంది.

# మంథనిలో విద్యను వ్యాపారంగా చూస్తున్న పలు ప్రైవేట్ పాఠశాలలు

**అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి**

**మొద్దు నిద్రలో విద్యాశాఖ అధికారులు**

**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బందెల రాజ్ కుమార్**




**మంథని** : మంథని మండలంలో కొన్ని ప్రైవేటు పాఠశాలలు విద్యను వ్యాపారంగా చూస్తున్నాయని కనీస విద్య ప్రమాణాలు పాటించకుండా ఫీజుల దోపిడీ చేస్తున్న కూడా విద్యాశాఖ అధికారులు చోద్యం చుస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బందెల రాజ్ కుమార్ మండిపడ్డారు. మంగళవారం మంథని పట్టణంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బందెల రాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు మాసాలు కావస్తున్న ఇప్పటివరకు జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారి గాని ఏ యొక్క ప్రైవేట్ పాఠశాలను సందర్శించి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని అన్నారు. మంథనిలో ప్రైవేట్ పాఠశాలలకు ఫీజుల నియంత్రణ అనేది లేకుండా పోయిందని ఆరోపించారు. పాఠ్యపుస్తకాల నుంచి మొదలు కొని టై,బెల్ట్,ఐడి కార్డులు, డ్రెస్సుల, పేరిట పలు ప్రైవేటు పాఠశాలలు విద్యార్థుల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. మంథని బాలికల (ఎస్ఎంహెచ్) హాస్టల్ కు ఇండివిద్యుయల్ వార్డెన్ నియమించాలని పలుమార్లు సంబంధిత అధికారులకు,జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చినప్పటికీ కూడా హాస్టల్స్ ను ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. హాస్టల్లను మూసివేసే దిశగా సంబంధిత అధికారులు చూస్తున్నట్లు కనబడుతుందని వారు మండిపడ్డారు. వెంటనే ఎస్సీ బాలికల (ఎస్ఎంహెచ్) హాస్టల్కు ఇండివిద్యుయల్ వార్డెన్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే మంథనిలో ఒక స్కూల్లో పూర్తిగా యూనిఫామ్ వేసుకు రాలేదని నెపంతో పిఈటి ఆ విద్యార్థి ని 100 బస్కీలు తీయించడం జరిగిందని ఆ సమాచారం కూడా పలు పత్రికల్లో వచ్చినప్పటికీ కనీసం ఆ స్కూలుకు వెళ్లి ఏం జరిగింది అని తెలుసుకునే పరిస్థితిలో కూడా మంథని విద్యాశాఖ అధికారులు లేరు అని అన్నారు.మంథనిలోని విద్యాశాఖ అధికారులు దున్నపోతు మీద వర్షం పడ్డ చందంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా మంథనిలోని విద్యాశాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి తేజ, ప్రవీణ్, గణేష్, రోహిత్ పాల్గొన్నారు.

## పారమిత ఉన్నత పాఠశాలలో స్కౌట్స్,గైడ్స్ ఇన్వెస్టిచర్ వేడుకలు

**కరీంనగర్** : స్థానిక మంకమ్మ తోట లోని పారమిత ఉన్నత పాఠశాలలో స్కౌట్స్, గైడ్స్ ఇన్వెస్టిచ ర్ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నూతన స్కౌట్స్ అండ్ గైడ్స్ లకు ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ , భాలాజీ, కవిత లు స్కౌట్ గైడ్స్ లకు స్కార్ఫ్ బ్యాడ్జను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ అనేది ప్రపంచంలోనే అతి పెద్ద సేవా సంస్థ. సమాజ సేవ కొరకు సిద్ధంగా ఉంటాము అనే నినాదంతో ప్రజలకు సేవ చేస్తుంది, కావున ప్రతీ విద్యార్థి ఈ కార్యక్రమంలో పాల్గొని 4 సంవత్సరాల శిక్షణ తీసుకుని గవర్నర్ రాష్ట్రపతి అవార్డులు పొంది క్రమశిక్షణ విలువలతో కూడిన జీవితాన్ని గడుపుతూ దేశసేవ చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా: ఇనుగంటి ప్రసాదరావు డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోద రావు నూతనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ కవిత, సమన్వయకర్తలు, గైడ్ కెప్టెన్ రజిత, స్కౌట్స్ మాస్టర్ జిలాని లు పాల్గొన్నారు.

## ఘనంగా మైబు సుభాన్ దర్గా పీర్ల ఉత్సవం



**రాయికోడ్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రమైన రాయికోడ్ లోని మైబు సుభాన్ దర్గా పీర్లకు మంగళవారం గంధం ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మైనార్టీ యువ నాయకులు మక్సూద్ ఆధ్వర్యంలో పెద్దలు మరియు యువకులు కలిసికట్టుగ మజీద్ నుండి పూరవీధుల గుండ ఊరేగింపుగా అంగరంగ వైభవంగా ఆటపాటల,భక్తి శ్రద్ధలతో దర్గా దగ్గరికి చేరుకొని గంధాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నేడు జరిగే కార్యక్రమంలో అధికారులు, అనాధికారులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, గ్రామ ప్రజలు, మండల వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, పార్టీలకు అతీతంగా నాయకులు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు హాజరు కావాలని మక్సూద్ నమస్కరించి వేడుకోవడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనవలసిందిగా కోరారు.

## సిర్గాపూర్ విద్యార్థుల ఎక్స్ పోజర్ విజిట్




**సిర్గాపూర్ అక్టోబర్ 14(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఫైనాన్షియల్ లిటరసీలో భాగంగా ఎక్స్ పోజర్ విజిట్ విద్యార్థులను హాజరు పరచనైనది. పోస్ట్ ఆఫీస్, ఎస్బిఐ బ్యాంక్ కు తీసుకెళ్ళి అక్కడ పౌరులకు అందుతున్న సౌకర్యాలను వివరించారు. పోస్ట్ మాస్టర్ కవిత, భారత పోస్టల్ సేవల గురించి విద్యార్థులకు చక్కగా అవగాహన కల్పించారు. అక్కడి నుండి ఎస్బిఐ బ్యాంక్ కు తీసుకెళ్ళి బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు బ్యాంక్ లో డబ్బులు ఎలా సమకూరుతాయి, వాటిని ప్రజలకు ఎలా అందజేస్తారని, వడ్డీ ఎలా ఉంటుందో లోన్ ఎందుకు ఇస్తారో, అకౌంట్ ఎవరికి ఎందుకు ఇస్తారనే వంటి అనేక అంశాలను విద్యార్థులకు వర్ణించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నాగారం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, వరప్రకాష్, సచిన్, రవి కుమార్, 8,9వ తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు





జిల్లా కు 32 కోట్లు బోనస్ పెండింగ్
నర్సాపూర్ సెగ్మెంట్ కి 8.1 కోట్లు
అధికారులకు ప్రారంభోత్సవంలో ఉన్న శ్రద్ధ రైతుల వసతులపై లేదు
ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి వ్యాఖ్య

**కొల్చారం ( ప్రజాజ్యోతి) అక్టోబర్ 14:** దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని నర్సాపూర్ శాసనసభ్యులు సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొంగోడు, నాయిని జాలాల్ పూర్, అం సానిపల్లి, కొల్చారం, వరిగుంతం, అప్పాజీ పల్లి, పోతం శెట్టి పల్లి గ్రామాలలో పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులకు కొనుగోలు కేంద్రాల ప్రారంభంపై ఉన్న శ్రద్ధ రైతులకు కల్పించే వసతులపై లేదని ఆరోపించారు. జిల్లాలో రైతులకు ఇవ్వాల్సిన బోనస్ 32 కోట్లు పెండింగ్లో ఉందని అలాగే నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని రైతులకు 8.1 కోట్లు బకాయి పడ్డ బోనస్ డబ్బులను వెంటనే చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. ఎంపీడీఓ రఫిక్ ఉన్నిసా, ఎఓ శ్వేత,మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా, డిసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ డీసీ ఎం ఎస్ వైస్ చైర్మన్ ఇంద్ర సేనా రెడ్డి,మండల యువత అధ్యక్షులు తునుకు పల్లి సంతోష్ రావు,మాజీ జడ్పీటీసీ ముత్యం గారి మేఘమాల సంతోష్, నరేందర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి,యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి, వేమారెడ్డి, సంజీవులు, పి ఎ సి ఎస్ చైర్మన్లు నాగురి మనోహర్, మన్నే రాములు,చిన్నారపు ప్రభాకర్, కుకునూరి సత్యనారాయణ గౌడ్,మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీ లు సంజీవులు, నెల్లి కిష్టయ్య,చిట్యాల యాదయ్య, కొమ్ముల యాదగౌడ్, సాయిని సిద్దిరాములు, సీఈఓ లు సాయిరెడ్డి, కృష్ణ, రాములు, ఆంజనేయులు, నాయకులు గౌరీశంకర్, చింతల యాదగిరి, సోమా నర్సిములు, ఏఈఓ లు స్రవంతి, శోభ, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి..

మండలంలోని పలు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
తహసిల్దార్ బాలలక్ష్మి, పిఏసిఎస్ చైర్మన్ అనంత్ రెడ్డి



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) అక్టోబర్ 14** వెల్దుర్తి మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెల్దుర్తి తహసిల్దార్ బాల లక్ష్మి, పిఏసిఎస్ చైర్మన్ అనంతరెడ్డి ప్రారంభించారు. మండలంలోని వెల్దుర్తి, శెట్టిపల్లి, బండపోసంపల్లి, చర్లపల్లి కుకునూరు జలాల్పూర్, మంగల్పర్తి, మానేపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినందున, రైతులు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ బాల లక్ష్మి కోరారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన ధాన్యాన్ని కి వారం రోజులనే రైతు ఖాతాల్లో డబ్బులు జమవుతాయని అన్నారు. దళారులకు ధాన్యాన్ని విక్రయించకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించి లాభాలు పొందాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం వేడుకలు.

**అల్లాదుర్గం అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఏటా అక్టోబర్ 5 నుండి 12 వరకు సమాచార హక్కు దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం తాసిల్దార్ మల్లయ్య ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి పలువురికి సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. సమాచార హక్కు వేడుకల్లో భాగంగా ఆర్.టి.ఐ లో ముఖ్యమైన సమస్యలు అడిగి పరిష్కారం చూపిస్తున్న కే బ్రహ్మం (అల్లాదుర్గం) గారిని ఘనంగా శాలువతో సత్కరించారు. సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో పారదర్శకత పెంచడానికి సమాచార హక్కు చట్టం వచ్చిందని , ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కలిగి ఉండాలని , చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో



రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టండి

,తహసీల్దార్ కు వినతి పత్రం.



**అల్లాదుర్గం అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. అల్లాదుర్గం గ్రామ శివారులోని 379 ప్రభుత్వ భూమిలో అక్రమ మట్టి తవ్వకాలు ను అరికట్టి ప్రభుత్వ పట్టా భూములను కాపాడాలని తాసిల్దార్ మల్లయ్య కు మంగళవారం పలువురు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లాదుర్గం మండల పరిధిలోని (379, ప్రభుత్వ అసైన్ పట్టా భూములు లో (265, 266, 267) సర్వే నెంబర్లు ప్రక్కన అసైన్ భూములలో ఏదేచ్ఛగా రాత్రి, పగలు అడ్డు అదుపు లేకుండా అక్రమ మట్టి తవ్వకాలు జరిపి అక్రమార్కులు మట్టి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని , ఇప్పటివరకు దీనిపై ఎన్నోసార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. ఒక్కోసారి సెలవు దినాలలో రాత్రి పగలు మట్టి తవ్వకాలు జరుపుతున్నారని, ఎవరైనా ఫిర్యాదు చేస్తే వారిపై బెదిరింపులకు, దాడులకు సైతం తెగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మట్టి తవ్వకాల వల్ల ప్రభుత్వ పట్టా భూములు దేనికి పనికిరాకుండా పెద్ద గొయ్యలుగా ఏర్పడి ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని వారన్నారు. మట్టితవ్వకాల వల్ల భూములు సేద్యానికి, ఇతర అవసరాలకు పనికిరాకుండా అక్రమార్కులు మట్టి తవ్వకాలు సాగిస్తున్నారని కావున ఉన్నతాధికారులు అక్రమ మట్టి తవ్వకాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

# ప్రజల గొంతెండకుండా చూడాలి

మున్సిపల్ కమిషనర్ కు జిఎంఆర్ ఫౌండేషన్ సభ్యులు ఫిర్యాదు



**నారాయణఖేడ్ అక్టోబర్ 14 ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణం 8వ వార్డులో తాగునీటి సమస్య తీర్చాలని, ప్రజల గొంతు ఎండకుండా చూడాలని నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ రావు కు జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్ టీం సభ్యులు మంగళవారం తెలిపారు. నారాయణఖేడ్ పట్టణంలోని 8వ వార్డులో గత 15 రోజులుగా తాగునీరు సరఫరా నిలిచిపోయిందని, దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ ని కలిగి సమస్యను వెల్లడిస్తూ ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో జి యం ఆర్ టీం ఫౌండేషన్ టీమ్ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన 8వ వార్డు కౌన్సిలర్ తుకారం రాజు, భీమ్ ఆర్మీ అధ్యక్షుడు అనుముల తుకారం, తాగునీరు లేక మహిళలు, వృద్ధులు, చిన్నారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు అధికారులను కోరారు. స్థానికులు కూడా తమ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై స్పందించిన మున్సిపల్ కమిషనర్, రేపు 8 గంటల సమయానికి నీటి సరఫరా ప్రారంభిస్తామని తెలుపుతూ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# మంత్రి పొన్నం మహిళలకు క్షమాపణ చెప్పాలి

**నర్సాపూర్ సునీత లక్ష్మారెడ్డి డిమాండ్**

**కొల్చారం, అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి)** భర్తను కోల్పోయిన బాధల్లో ఉన్న జూబ్లీహిల్స్ బిఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత ను అవమానపరిచేలా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడిన మాటలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సుని తా లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం కొల్చారం మండలం పర్యటన కు వచ్చిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాజీ జడ్పీటీసీ ముత్యం గారి మేఘమాల సంతోష్ లతో కలిసి వరిగుంతంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భర్తను కోల్పోయిన బాధలో ఉన్న జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత బాధతో రోదిస్తే సినిమాలో లాగా నాటకాల ఏడుపు అంటూ వ్యంగంగా మాట్లాడిన మహిళను ఆదరించి అండగా ఉండవలసింది పోయి అవమానించే లాగా మాట్లాడడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి పొన్నం వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణలు



చెప్పకుంటే మహిళా కార్యకర్తలతో కలిసి పొన్నం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో మంత్రుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. తమ తోటి మంత్రులను సైతం మహిళలు, అట్టడుగు వర్గాల కు చెందిన వ్యక్తులు అన్న భేదము లేకుండా వ్యంగ్యంగా మాట్లాడుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ముత్యం గారి మేఘమాల సంతోష్, పార్టీకి చెందిన మహిళా కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ పాపం రామాయంపేటకు శాపం

**గత పదేళ్లలో పేట వెనుకబాటుకు ఇదే కారణం,,,,,**
**గల్లీలలో గుంతలు రోడ్డు పట్టించుకోని అప్పటి నాయకులు,,, ఎక్కడ వేసిన గొంగడి గత ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం,,,,సామాజిక న్యాయమే కాంగ్రెస్ లక్ష్యంలి**

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు**

**కాంగ్రెస్ టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రామచందర్ గౌడ్**



**రామాయంపేట అక్టోబర్ 14:** రామాయంపేట పాపం టిఆర్ఎస్ శాపం,,,,,, గత పది సంవత్సరాలు రామాయంపేట వెనుకబడిట కారణం అదే,,,, గల్లీలలో గుంతల రోడ్లు పట్టించుకోని అప్పటి అధికార నాయకులు,,,, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే వేసిన గత ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం,,,, రామాయంపేట పూర్తిగా వెనుకబడి కళావిహీనం కావడానికి మెదక్ బి ఆర్ఎస్ నియోజకవర్గ మరియు రామాయంపేట స్థానిక గత అధికార నాయకుల నిర్లక్ష్యమని తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధ పల్లె రామచంద్ర గౌడ్ అన్నారు ఆయన ఒక ప్రకటనలో ఒకప్పటి రాజకీయ సామాజిక ఆర్థిక వ్యాపార కేంద్రమైన రామాయంపేట పట్టణం మండలం నాటి అధికార ప్రజాప్రతినిధులు నాయకుల స్వార్థ చింతన ప్రజాదరణ దోపిడీ వల్లనే కళాభిహీనమైంది అన్నారు గత పది సంవత్సరాలుగా అధికార బి ఆర్ ఎస్ రామాయంపేట మండలం పట్టణ నే మాత్రం పట్టించుకోలేదు అన్నారు పట్టణం మాత్రం ఇక్కడ చూసిన గుంతలతో సీసీ రోడ్లు లేక ప్రజలు అనేకసార్లు ప్రమాదంలో పడ్డారని అన్నారు స్థానిక సంస్థల నిధులు కూడా పట్టణ అభివృద్ధికి తోడ్పడలేదని అన్నారు ఎవరికి వారే యమునా తీరే అధికారాన్ని దుర్వినియోగం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ రాగానే పట్టణంలో అనేక సీసీ రోడ్లు మరమ్మత్తులు చేపట్టడం జరిగిందన్నారు 12 వార్డుల్లో రోడ్లకు శంకుస్థాపన జరిగిందన్నారు కెసిఆర్ కాలనీ కూడా రోడ్డు ప్రణాళిక చేయడం జరిగిందన్నారు అందులో భాగంగానే మట్టి వేసి నడవడానికి సిద్ధం చేస్తున్నారన్నారు వరెంతో వారికంత న్యాయం అనే సిద్ధాంతానికి కట్టుబడిన కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు నిజమైన సామాజిక న్యాయం అందించాలనే సంకల్పంతో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచింది. పార్టీ నాయకులు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణలో కులగణన సర్వే పూర్తి చేసి, విద్య, ఉపాధి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అధిక ప్రాధాన్యం కల్పించింది. అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉండడంతో ప్రభుత్వం ఆర్డినెన్స్ రూపంలో ముందుకు సాగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం జరగకూడదనే దృఢ సంకల్పంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీవో విడుదల చేయడంతో బడుగు, బలహీన వర్గాలకు జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ పదవులలో అవకాశం లభించింది. హైకోర్టు కొన్ని సాంకేతిక కారణాలతో తాత్కాలికంగా స్టే ఇచ్చినా జీవోను రద్దు చేయలేదు. కాంగ్రెస్ విడుదల చేసిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఆత్మస్ఫూర్తిగా ఈ చర్యను ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లింది. బీసీలకు న్యాయం జరగకూడదనే ఉద్దేశంతో బీఆర్ఎస్, బీజేపీలు ప్రతిదశలో అడ్డుపడుతున్నాయని కాంగ్రెస్ విమర్శించింది. రిజర్వేషన్లకు మద్దతుగా బీసీ సంఘాలు న్యాయపరంగా పోరాటం చేస్తున్నప్పటికీ ఈ రెండు పార్టీలు దూరంగా ఉన్నాయని ఆరోపించింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 23 శాతంకు తగ్గించడం సామాజిక న్యాయం పై, మోసం అని కాంగ్రెస్ పేర్కొంది. సామాజిక న్యాయమే మా ధర్మం బీసీల కు, న్యాయం జరిగేవరకు విశ్రాంతి తీసుకోము అని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు.

## పత్తి పంటకు కనీసం మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించాలి.



**అల్లాదుర్గం అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. పత్తి పంటకు కనీస మద్దతు ధర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని వివిధ గ్రామాల రైతులు కోరుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పత్తి పంట పూర్తిగా నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి రాత్రనక పగలనక ఆలుగాలం కష్టించి పనిచేసిన, అకాల వర్షాలతో పంటలు పూర్తిగా నట్టేట ముంచిందని, రైతులు తీవ్ర నష్ట పోయే ప్రమాదం ఉందని వాపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పత్తి పంటకు కనీస మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన నవీన్ గుప్తా

**బాధిత కుటుంబాలకు15 వేల రూపాయలు అందజేత,,**



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 14:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని వివిధ గ్రామాలలో శివ్వంపేట మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత పులిమామిడి నవీన్ గుప్తా మంగళవారం నాడు పర్యటించడం జరిగింది,ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి, నేనున్నానంటూ ధైర్యం కల్పించి తక్షణ సహాయంగా మూడు కుటుంబాలకు 15 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది,శివ్వంపేట మండల పరిధిలోని బిఖ్య తాండ గ్రామపంచాయతీ పరిధిలోగల సిత్య గిరిజన తాండాకు చెందిన మునావత్ రాములు నాయక్ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న నవీన్ గుప్తా అక్కడికి వెళ్లి అంత్యక్రియల నిమిత్తం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది, అదేవిధంగా బిక్కయ గ్రామ పంచాయతీకి చెందిన ధనావత్ ధన్ సింగ్ ఆకస్మికంగా మృతించడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయంగా నవీన్ గుప్తా 5000 రూపాయల సహాయంగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు,అదేవిధంగా మండల పరిధిలోని చిన్న గొట్టిముక్కల గ్రామానికి చెందిన మన్నె సత్తయ్య అనారోగ్యంతో మరణించడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి సభ్యులకు ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తక్షణమే అందజేశారు,ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులిమామిడి నవీన్ గుప్తాకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో నవీన్ గుప్త తో పాటు ఆయన సహచరులు,ఆయాల ఆయా గ్రామాల ప్రజలు ఉన్నారు,

# బాలికల ఆత్మ రక్షణకు చట్టాలు దోహదపడతాయి







**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలు బాలికలకు తమ ఆత్మ రక్షణకు దోహదపడతాయని జూనియర్ సివిల్ జడ్జ్ ప్రభుత్వ సహాయ న్యాయవాది సుధాకర్, మెదక్ డిస్ట్రిక్ట్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి హేమా భార్గవి, ఎస్సై రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా నర్సాపూర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు, న్యాయవాదులు హాజరయ్యి మాట్లాడారు. దేశంలో బాలికల రక్షణ కోసం భారత రాజ్యాంగం పలు రకాల చట్టాలను రూపొందించింది. బాలికలు తమ ఆత్మ ధైర్యంతో తమ రక్షణకు చట్టాలను సద్వినియోగించుకుని, సమస్యల నుండి రక్షించుకోవాలన్నారు. అనువార్య కారణాలు, పోకిరిల నుండి బాలికలకు చట్ట విరుద్ధమైనటువంటి చేష్టలు తలెత్తినప్పుడు రక్షణ కొరకు 100 ద్వారా, షీ టీంకు సమాచారం ఇచ్చి తక్షణమే ప్రత్యక్ష సహాయం అందుకోవచ్చునని స్పష్టంగా తెలిపారు. బాల్య వివాహాలను రూపుమాపడం కోసం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి చిన్నారులందరు విజ్ఞావంతులుగా ఎదిగి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, అదేవిధంగా బాల్య వివాహాలను నిర్మూలించాలన్నారు. ఏదైనా చట్టపరమైనటువంటి సమస్యలు తలెత్తినప్పుడు న్యాయ సహాయం పొందుటకు నర్సాపూర్ మండల్ ఈగల్ సర్వీస్ కమిటీని ఆశ్రయించవచ్చునన్నారు. కార్యక్రమంలో దట్ షాపూర్ ఎంఈఓ తారా సింగ్, మండలికల్ సర్వీస్ కమిటీ న్యాయవాదులు స్వరూప రాణి, మధు శ్రీ శర్మ, రాజు, సాయికుమార్, ఐసిడిఐ సూపర్వైజర్ కవిత, అప్ కోఆర్డినేటర్ సంతోష, జెండర్ కోఆర్డినేటర్ కవిత, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గంజాయి మొక్కల కోసం డ్రోన్ కెమెరాతో తనిఖీ

: సీఐ వెంకట్ రెడ్డి



**సిర్గాపూర్ అక్టోబర్ 14(ప్రజాజ్యోతి):సంగారెడ్డి జిల్లా** సిర్గాపూర్ మండల పరిధిలోని పటేల్ తండా,గైరాన్ తండాలలో పత్తి పంటలు, కంది చెన్లను కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి, సిర్గాపూర్ ఎస్సై మహేష్ స్పెషల్ పార్టీ కలిసి డ్రోన్ కెమెరా ద్వారా మంగళవారం నాడు తనికి చేయ్యడం జరిగింది. స్పెషల్ పార్టీతో ప్రతి రోజు డ్రోన్ ద్వారా కంగ్టి, సిర్గాపూర్, కల్హేర్ మండలల్లో తనకి చేయ్యడం జరుగుతుందని సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. ఎవరైనా గంజాయి సాగు చెస్తే కేసు నమోదు చేసి జైల్ కు పంపించడం జరుగుతోందని, ప్రభుత్వం నుండి వచ్చే అన్ని పథకాలు కూడా కట్(నిలిపి వెయ్యడం) జరుగుతుందని, రైతు బంధు, కరెంట్ కనెక్షన్, ప్రభుత్వ బీమాలు అన్ని నిలిపివేయబడతయాని అన్నారు. కొత్త చట్టం ప్రకారం ఆస్తులను కూడా జప్తు చేయ్యడం జరుగుతయాని, ఎవరన్నా గంజాయి సాగు చేసిన పోలీస్ వారికి తెలియజేయాలి వారి వివరాలు గోప్యంగా ఉంచబడతయాని సీఐ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# ఉపాధి హామీ కూలీలు ఆధార్ ఈకెవైసి చేయించుకోవాలి



సిర్గాపూర్ అక్టోబర్ 14(ప్రజాజ్యోతి):సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రం, మండల పరిధిలో ఉపాధి హామీ కూలీలు ఆధార్ ఈకెవైసి చేయించుకొని వారు ఈకెవైసి చేయించుకోవాలని ఆడిష్నల్ పీడీ రాజు, ఏపివో బస్వరాజ్ ప్రజలను కోరారు. అలాగే సిర్గాపూర్ మండల పరిధిలో ఉపాధి కూలీలు ఆధార్ ఈ కెవైసి చేయించుకొని వారు ఎవరైనా ఉంటే తమ తమ గ్రామపంచాయతీ వద్దకు వచ్చి చేయించుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు వచ్చిన వారు తప్పకుండా లిఆధార్ ఈకెవైసి చేయించుకోవాలి మీకు మస్టర్ పేమెంట్ ద్వారా 27 వేల రూపాయల బిల్లు చేయ్యలని అదే విధంగా ఎస్బిఎం స్కీం ద్వారా 12 వేల రూపాయలు పేమెంట్ ఇవ్వాలని, ఉపాధి హామీ పని బుక్ అనగా జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ పని చేసినా చేయ్యకపోయినా తప్పకుండా ఆధార్ ఈ కెవైసి చేయించుకోవాలని ఒకవేళ మీరు ఇదే విధంగా ఈ కెవైసి చేయించుకోక నిర్లక్ష్యంగా ఉంటేదరాబోయే రోజుల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అవసరం ఉన్నప్పుడు మీకు ఏ స్కీమ్ వర్తించదు. మీ యొక్క జాబ్ కార్డ్ ఆన్లైన్ లో రద్దు కావడం జరుగుతుంది కాబట్టి ఇట్టి విషయం ప్రతి ఒక్కరు ఈ కెవైసి చేయించుకవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆడిష్నల్ పీడీ రాజు, ఎంపిడివో శారద దేవి, ఏపివో బస్వరాజ్, టిఏ కృష్ణ, ఎఫ్ఏ వెంకట్ రాములు పాల్గొన్నారు.

## వరి పంట చివరి దశలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి,,

ఏడిఏ సంధ్యారాణి



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 14 :** పంటల చివరి దశలో రైతుల జాగ్రత్త ఎంతో అవసరమని నర్సాపూర్ డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి సంధ్యారాణి పేర్కొన్నారు. మంగళవారం ఆమె శివ్వంపేట ఏవో లావణ్య తో కలిసి మండల కేంద్రమైన శివ్వంపేట లోని చివరి దశలో ఉన్న వివిధ రైతుల వరి పంట పొలాలను సందర్శించారు.దీనిలో భాగంగా వ్యవసాయ శాఖ అధికారులు వరి పంటలో దోమపోటు, సుడిదోమ, కంకి నల్లి అలాగే మెడ విరుపు తెగులు లను గమనించి పరిశీలించారు. అయితే రైతులు సుడిదోమను గమనించిన వెంటనే పొలంలో నీటిని తగ్గించాలని, తీవ్రత ఎక్కువగా ఉన్నట్లయితే ట్రైఫ్లూమెజోపైరం లేదా ఇమిడాక్లోప్రిడ్ 40 శాతం ఇతిప్రోల్ 40 శాతం డబ్ల్యూ జి 0.25 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా వరిలో కంకినల్లి నివారణకు స్పైరో మెసిఫేన్ 1మిల్లి లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని అలాగే వరిలో మెడవిరుపు తెగులు గమనించినట్లైతే నివారణకు ట్రైసైక్లోజోల్ 0.6 గ్రాములు లేదా ఐసోప్రోథాయోలేన్1.5 మిల్లి లీటర్ లేదా కాసుగామైసిన్ 2.5 మీల్లి లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అందరూ రైతులు పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు,వారి వెంట ఏఈఓ వినీత, భవాని రైతులు ఉన్నారు.

## ట్యాంకు నిండగానే రహదారిపైకి నీరు

బురద మయంగా మారిన రోడ్డు

శాశ్వత చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 14:** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని రామాలయం వద్ద ఉన్న మంచినీటి ట్యాంకు నుండి నీరు రోడ్డుపైకి చేరి వృథా అవుతోంది. ట్యాంకు నిండగానే నీరు బయటకు నీరు బయట పారడంతో ఆ ప్రాంతం బురదమయంగా మారి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోంది. గ్రామస్తులు పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వృథా అవుతున్న నీటిని కోనేరులోకి లేదా డ్రైనేజీలోకి మళ్లించేలా శాశ్వత చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.